రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

సర్కారు హాస్పిటల్ తనిఖీలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

జనగామ, ఆగస్టు 1 (నమస్తే తెలంగాణ) : రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా వైద్యులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని ఆయన సందర్శించి రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వారి కుటుంబీకులతో మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేసి వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓపీ సేవలకు సంబంధించిన ఔట్, ఇన్ పేషెంట్ వివరాలపై ఆరా తీసిన కలెక్టర్ ఓపీ సేవలను మరింతగా పెంచాలన్నారు. హెచ్‌ఐవి సెంటర్‌ను పరిశీలించిన ఆయన ఈ మహమ్మారిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రక్తనిధి వార్డును తనిఖీ చేసి నిల్వలు సరిపడా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని, ఎంసీహెచ్ ఆసుపత్రిలో కూడా రక్త నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని షేక్‌రిజ్వాన్‌బాషా కోరారు. ఆరోగ్యశ్రీ వార్డును పర్యవేక్షించిన కలెక్టర్ ప్రతి రోజూ వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనంతరం దవాఖాన ఇన్‌చార్జి సూపరింటెండెంట్ కేశవనాథ్, హెచ్‌వోడీలు, వైద్యులు, సిబ్బందితో సమావేశమై వైద్యసేవలపై దిశానిర్దేశం చేశారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

జనగామ, ఆగస్టు 1 (నమస్తే తెలంగాణ) : ప్రతిఒక్కరూ మొ క్కలు నాటి సంరక్షించాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ కోరా రు. గురువారం జిల్లా కేంద్రంలోని బతుకమ్మకుంటలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, కౌన్సిలర్ వాంకుడోత్ అరుణతో కలిసి వనమహోత్సవం నిర్వహించారు. మొక్కలు నాటిన అనంతరం వారు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు గాడిపెల్లి ప్రేమలతరెడ్డి, పేర్ని స్వరూప, గాదెపాక రాంచందర్, పాక రమ, బీఆర్‌ఎస్ నాయకులు, వాకర్స్ బండ యాదగిరిరెడ్డి, నీల యాదగిరి, పిట్టల సురేశ్, ఏడవెల్లి కృష్ణారెడ్డి, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరి వెంకటేశ్వర్లు, సిద్ధం శివ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే కడియం కృతజ్ఞతలు

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో హైదరాబాద్‌లోని సీఎం చాంబర్‌లో మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి గురువారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తూ సీఎంకు పుష్పగుచ్ఛం అందించి స్వీట్లు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే కడియం శ్రీహరిని ఎమ్మార్పీఎస్ నాయకులు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

'దళితబంధు' ప్రతినిధుల ముందస్తు అరెస్టు..

జనగామ పోలీస్ స్టేషన్‌లో దళితబంధు సాధన సమితి ప్రతినిధులు

జనగామ, ఆగస్టు 1 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ ప్రభుత్వం దళితబంధు పథకానికి రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ దళితబంధు సాధన సమితి నేతృత్వంలో చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం దళిత నాయకులను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. నాయకులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నేతలు దళితబంధు పథకంలో లబ్ధిదారులకు రూ.12 లక్షల చొప్పున సాయం అందిస్తామని చెప్పి ఆచరణలో విఫలమయ్యారని విమర్శించారు. అరెస్టయిన వారిలో నాయకులు పసుల ఏబెల్, ఊడుగుల నర్సింహులు, తిప్పారపు విజయ్ కుమార్, బొట్ల శేఖర్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

10న జనగామలో పోలీసుల 5కే రన్

జనగామ, ఆగస్టు 1 (నమస్తే తెలంగాణ) : డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా జనగామ పోలీసుల ఆధ్వర్యంలో ఈనెల 10న ఉదయం 6గంటలకు 5కే రన్ నిర్వహిస్తున్నట్లు ఏసీపీ పార్థసారథి తెలిపారు. గురువారం అర్బన్ సీఐ రఘుపతిరెడ్డితో కలిసి 5కే రన్‌కు సంబంధించి రిజిస్ట్రేషన్ చేసుకునే లింక్ యాప్‌ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. రన్‌లో పాల్గొనాలనే ఆసక్తి ఉన్న వారు 6వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఇందులో పాల్గొన్న వారికి టీషర్టులు ఇస్తామని, మొదటి ముగ్గురు మహిళలు, పురుషులకు బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు.

గల్లంతైన విద్యార్థిని కోసం గాలింపు ముమ్మరం

జనగామ, ఆగస్టు 1 (నమస్తే తెలంగాణ) : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య సరయూ నది ఘాట్‌లో వరదల్లో గల్లంతైన జనగామకు చెందిన తేజస్విని (17) ఆచూకీ ఇంకా లభించలేదు. నది పొడువునా ఇరువైపులా ఓ వైపు తాళ్లపల్లి నాగరాజు కుటుంబ సభ్యులు, మరో వైపు ప్రభుత్వ రెస్క్యూ బృందాలు నిర్విరామంగా గాలిస్తున్నాయి. నాలుగు రోజులుగా తేజస్విని కోసం గాలిస్తున్న నేపథ్యంలో గురువారం వరకూ ఆమె ఆచూకీ తెలియలేదు. దీంతో నాగరాజు కుటుంబంలో తీవ్ర ఆందోళన నెలకొన్నది.

VAAGDEVI ENGINEERING COLLEGE
AUTONOMOUS AND ACCREDITED BY NAAC WITH 'A+' GRADE
Private Un-Aided Non-Minority, Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH
Khammam Road, Bollikunta, Warangal-506005, Telangana State
TGEAPCET CODE : VGWL
ADMISSION NOTIFICATION FOR B-CATEGORY SEATS IN B.TECH
Applications are called from eligible candidates for "B" Category seats for the Academic Year 2024-25 for Admission into the following B.Tech. courses.
Course: ECE | CSE | CSE(AI&ML) | CSE(DS)
The candidates may obtain application forms from the college office on all working days from 9:30a.m to 04:30p.m or download from the college website. Last date for submission of filled-in application along with necessary documents is by 05:00p.m on 09.08.2024.
Note: Admissions will be made as per guidelines issued by the Govt. of Telangana from time to time.
Date: 01.08.2024 Sd/- Principal
Contact: 8886536969, www.vecw.edu.in

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై నిరసన వెల్లువ

- బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణలు చెప్పాలని శ్రేణుల డిమాండ్
- జిల్లావ్యాప్తంగా రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం
- జనగామ చౌరస్తాలో అడ్డుకున్న పోలీసులు

జనగామ : ఆర్టీసీ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు, దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకుంటున్న పోలీసులు

జనగామ, ఆగస్టు 1 (నమస్తే తెలంగాణ) : బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్‌ఎస్ శ్రేణులు గురువారం జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించాయి. రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రాల్లో ఆందోళన నిర్వహించి సీఎం దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపు మేరకు జనగామ చౌరస్తాలో మహిళలు, పార్టీ శ్రేణులు ర్యాలీగా వచ్చి సీఎం దిష్టిబొమ్మ దహనానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పార్టీ నాయకుల చేతుల్లో ఉన్న బొమ్మను పోలీసులు లాగేసుకునే ప్రయత్నంలో జరిగిన పెనుగులాట కొద్దిసేపు ఉద్రిక్తతకు దారితీసింది. ఎట్టకేలకు పోలీసులు దిష్టిబొమ్మను బలవంతంగా లాగేసుకున్నా.. మిగిలిన శకలాన్ని పార్టీ శ్రేణులు దహనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు ఏడవెల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందన్న కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా తన స్థాయి మరిచి వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఆడబిడ్డలకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, కౌన్సిలర్లు మారబోయిన పాండు, దయాకర్, వాంకుడోత్ అనిత, పేర్ని స్వరూప, పాక రమ, కో-ఆప్షన్ సభ్యులు మసియోద్దీన్, నాయకులు బండ యాదగిరిరెడ్డి, వంగ ప్రణీత్‌రెడ్డి, ఎండీ యాకూబ్ పాషా, దేవునూరి సతీశ్, పంతులు ప్రభాకర్‌రావు, బొల్లం శారద స్వామి, మామిడాల రాజు, ఆకునూరి వెంకన్న, సోషల్ మీడియా ఇంచార్జీ రాజు, బీఆర్‌ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, గంగాభవానీ, రాజు పాల్గొన్నారు.

దేవరుప్పుల : సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

జిల్లా వ్యాప్తంగాఆందోళనలు

దేవరుప్పుల/నర్మెట/బచ్చన్నపేట/రఘునాథపల్లి/స్టేషన్‌ఘన్‌పూర్/పాలకుర్తి రూరల్/కొడకండ్ల : బీఆర్‌ఎస్‌కు చెందిన మహిళా ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నేతృత్వంలో నిరసన వ్యక్తం చేస్తూ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. దేవరుప్పులలో నిర్వహించిన ఆందోళనలో పార్టీ మండల అధ్యక్షుడు మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ ఎంపీపీ బస్వ సావిత్రి, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, చింత రవి, కొల్లూరు సోమయ్య, ధరావత్ రాంసింగ్, జోగు సోమనర్సయ్య, కోతి ప్రవీణ్, కుతాటి నర్సింహులు, గేమానాయక్, బండి నర్సింహులు, గడ్డం రాజు, పానుగంటి గిరి, నవీన్‌నాయక్, తోటకూరి కిష్టయ్య, బస్వ వెంకన్న, వీరాచారి, తిరుమలేశ్, గండిపల్లి యాకయ్య, ఖాసీం, రెడ్డి రాజుల కొండయ్య, అబ్బసాయిలు, పైండ్ల రవి, చింత సోమయ్య, బిళ్ల యాదవరెడ్డి పాల్గొన్నారు. నర్మెటలో నిర్వహించిన నిరసనలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్, నర్మెట, తరిగొప్పుల మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, మాజీ సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి, నాయకులు నీరేటి సుధాకర్, గుడికందుల నరహరి, ముప్పిడి ప్రతాప్, సల్మాన్‌రెడ్డి, జాల కిషన్, నక్కల రవి, కుంటి కమలాకర్, కన్నెబోయిన అంజనేయులు, వస్పరి రాజు, అంజయ్య పాల్గొన్నారు. బచ్చన్నపేటలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మాజీ ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు, మాజీ వైస్ ఎంపీ పీ అనిల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, నాయకులు మల్లారెడ్డి, బాల్‌రెడ్డి, కోనేటి స్వామి, రాజనర్సు, నరేందర్, షబ్బీర్, ప్రతాప్‌రెడ్డి, మధుప్రసాద్, ఫిరోజ్, ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, కొండి వెంకట్‌రెడ్డి, ముశిని రాజుగౌడ్, ఐలయ్య, కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, హరిప్రసాద్ పాల్గొన్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో నిర్వహించిన నిరసనలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, మాజీ ఎంపీటీసీ కనకం స్వరూపాగణేశ్, కుంభం కుమార్, గుండె మల్లేశ్, నాగపురి పావని, పులి రవి, చింత శ్రీను, మాతంగి దేవ య్య, గుండె రంజిత్, మంద సుమన్, గాదె రాజు పాల్గొన్నారు. కొడకండ్లలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రాము, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్ రావు, బాకీ ప్రేమ్‌కుమార్, చెంచు రాజిరెడ్డి, మసురం వెంకటనారాయణ, మిట్టపల్లి వీరసోములు పాల్గొన్నారు. పాలకుర్తిలోని రాజీవ్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, జర్పుల బాలునాయక్, చిలుకమారి నాగేశ్వర్, దొంతమల్ల గణేశ్, గర్వందుల మల్లేశ్, తాడేం రవి, ఎడవెల్లి రమేశ్, పుస్కూరి కళింగరావు, జంపాల ఆంజయ్య, నకీర్త యాకయ్య, ఎండీ నాసర్, మాటూరి యాకయ్య, వీరమనేని హనుమంతరావు, కారుపోతుల కుమార్, పొన్నం యాకయ్య పాల్గొన్నారు, తరిగొప్పులలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి, మండల అధికార ప్రతినిధి చిలువేరు లింగం, మాజీ జడ్పీటీసీ ముద్దసాని పద్మజావెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దామెర ప్రభుదాస్, మాజీ ఎంపీటీసీ భూక్యా జూంలాల్‌నాయక్, గ్రామ అధ్యక్షుడు అంకం రాజారం, మాజీ వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల, సంజీవులు, మాజీ సర్పంచ్ ముక్కెర బుచ్చిరాజు, అంకం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నూకల కృష్ణమూర్తి, రామరాజు పాల్గొన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్ : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

పాలకుర్తి : సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

ఎస్సీ వర్గీకరణ చారిత్రక ఘట్టం

- మాజీ ఎమ్మెల్యే రాజయ్య, మానవ హక్కుల కమిటీ నేత కరుణాకర్
- జిల్లా వ్యాప్తంగా సంబురాలు

అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న టీ రాజయ్య

జనగామ, (నమస్తే తెలంగాణ), స్టేషన్ ఘన్‌పూర్/బచ్చన్నపేట/రఘునాథపల్లి/దేవరుప్పుల, ఆగస్టు 1 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో మాదిగల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. గురువారం స్టేషన్‌ఘన్‌పూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. రాజయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు రావడం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి గాదె పృథ్వీ, దళిత నాయకుడు కలకోల యాదగిరి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, మాజీ జడ్పీటీసీ మారపాక రవి పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ చారిత్రక ఘట్టమని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర నాయకుడు యాసారపు కరుణాకర్ జనగామలో అన్నారు. ఎమ్మార్పీఎస్ నేతృత్వంలో వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా మాదిగలు చేస్తున్న పోరాటానికి అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయమని పేర్కొన్నారు. మాదిగలకు విద్య, ఉద్యోగాల్లో జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన మందకృష్ణ మాదిగ నిర్వహించిన పోరాటం ఎంతో గొప్పదన్నారు. మరోవైపు బచ్చన్నపేటలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్ నేతృత్వంలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. నాయకులు ఆల్వాల ఎల్లయ్య, నర్సింగరావు, పాకాల కుమారస్వామి, నల్ల అంజయ్య పాల్గొన్నారు. రఘునాథపల్లిలో కాంగ్రెస్ నాయకుడు కడారి నాగేశ్వర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్ఠానం మాదిగలకు ఎంపీ సీట్లు ఇవ్వకుండా తప్పు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవరుప్పులలో ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి సంఘం మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ నేతృత్వంలో పాలాభిషేకం చేశారు.

ఎస్సై, సీఐల బదిలీ

సుబేదారి, ఆగస్టు 1 : వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో నలుగురు సీఐలు, ఏడుగురు ఎస్సైలను బదిలీ చేస్తూ గురువారం సీపీ అంబర్ కిశోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనరేట్ ఐటీ విభాగంలో పని చేస్తున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి రఘునాథపల్లికి బదిలీ కాగా, అక్కడ పని చేస్తున్న శ్రీనివాస్ కమిషనరేట్ పీసీఆర్, ఐటీ విభాగానికి బదిలీ అయ్యారు. ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్‌కుమార్ ధర్మసాగర్‌కు బదిలీ కాగా, ఇక్కడ పని చేస్తున్న మహేందర్‌ను వరంగల్ సీసీఎస్‌కు బదిలీ చేశారు. అలాగే వేణుకు స్టేషన్ ఘన్‌పూర్ సీఐగా పోస్టింగ్ ఇచ్చారు. కొడకండ్లలో ఎస్సైగా పని చేస్తున్న బండి శ్రవణ్‌కుమార్ లింగాలఘనపురానికి బదిలీ కాగా, ఇక్కడ పనిచేస్తున్న రాజు ఇంతేజార్‌గంజ్‌కు, కేయూసీలో పనిచేస్తున్న ఎస్సై బానోత్ రామ్‌చరణ్ జఫర్‌గఢ్‌కు, వీఆర్‌లో ఉన్న నవీన్‌కుమార్ చిల్పూర్‌కు బదిలీ చేశారు.

భూఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

చిల్పూరు, ఆగస్టు 1 : భూఆక్రమణదారులపై అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు. గురువారం మండలంలోని శ్రీపతిపల్లిలో సర్వే నంబర్ 312/ఈలోని గౌలికర్ రాజయ్య భూమిని కొందరు కబ్జా చేశారని ఆరోపిస్తూ ఫ్లెక్సీతో నిరసన తెలిపారు. రాజయ్య మృతి చెందడంతో ఆయన భార్య పేరున ఉన్న భూమిని కొందరు బెదిరింపులకు గురిచేస్తున్నారని వివరించారు. దీనిపై రెవెన్యూ అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని బాధితులు కోరారు.

రైతుబీమాకు దరఖాస్తు చేయాలి

జఫర్‌గఢ్, ఆగస్టు 1 : మండలంలోని ఆయా గ్రామాల రైతులు రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఈవోలు ప్రశాంత్, శిరీషా, అనిత కోరారు. గత జూన్ 28లోపు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన వారు దరఖాస్తు చేయాలని సూచించారు.

నీర్మాలలోని కృష్ణమూర్తి స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పెత్తందార్లపై పోరాడిన కాసం కృష్ణమూర్తి

దేవరుప్పుల/పాలకుర్తి/బచ్చన్నపేట, ఆగస్టు 1: భూస్వాములకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత కాసం కృష్ణమూర్తి పోరాడారని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. కృష్ణమూర్తి 18వ వర్ధంతి సభను మండలంలోని నీర్మాలలో సింగారపు రమేశ్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకట్రాములు, సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి మాట్లాడుతూ భూస్వాములకు, రజాకార్లకు వ్యతిరేకంగా పేదల హక్కుల కోసం పోరాడిన నేత కృష్ణమూర్తి అని కొనియాడారు. నాయకులు పల్లా కృష్ణారెడ్డి, నాయకులు చుంచు యుగేందర్, బూడిద గోపి, జోగు ప్రకాశ్, తుటి దేవదానం, గోసంగి శంకరయ్య పాల్గొన్నారు. పాలకుర్తిలోని చిట్యాల ఐలమ్మ స్మారక భవనంలో కాసం కృష్ణమూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సోమ సత్యం, చెరిపెల్లి కొమురయ్య, కడారి పెద్ద యాకయ్య, శివరాత్రి సోమయ్య, కాసర్ల సోమయ్య, పద్మ, యాదమ్మ, లక్ష్మణ్, పాల్గొన్నారు. బచ్చన్నపేటలో సీపీఎం మండల ఇన్‌చార్జి చుంచు విజేందర్, నాయకులు ఇంజ ఎల్లయ్య, పర్వతం మధుప్రసాద్, నర్సింహులు, ఆశోక్, బాలరాజు, మనోహర్ పాల్గొన్నారు.

పంట రుణాలు మాఫీ చేయాలని ఆందోళన


మల్కాపూర్‌లో ధర్నా చేస్తున్న నాయకులు

చిల్పూరు, ఆగస్టు 1 : వ్యవసాయ పంట రుణాల మాఫీలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ గురువారం మండలంలోని మల్కాపూర్ ఇండియన్ బ్యాంకు ఎదుట సీపీఎం నేతృత్వంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి సాదం రమేశ్ మాట్లాడుతూ ఇక్కడి బ్యాంకు పరిధిలోని ఎనిమిది గ్రామాలకు చెందిన 3,625 మంది రైతులు పంట రుణాలు తీసుకున్నా మాఫీ కాలేదన్నారు. దీనికి కారణమైన బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవుల ప్రభాకర్, శివరాత్రి సాలయ్య,ఆవుల లింగయ్య, కాసాని లింగయ్య, సాదం రాములు, సుంకబుచ్చయ్య, శివరాత్రి వెంకటయ్య పాల్గొన్నారు.

బచ్చన్నపేట ఎంపీడీవోగా మల్లికార్జున్

బచ్చన్నపేట, ఆగస్టు 1 : బచ్చన్నపేట ఎంపీడీవోగా మల్లికార్జున్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. లింగాలఘనపురం మండలంలో ఎంపీవోగా బాధ్యతలు నిర్వర్తించిన మల్లికార్జున్ బదిలీపై బచ్చన్నపేటకు రాగా, ఇక్కడ ఎంపీడీవోగా పని చేసిన రఘురామ కృష్ణ లింగాలఘనపురానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా మల్లికార్జున్‌ను జీపీ కార్యదర్శులు సత్కరించి అభినందించారు.

బస్సును ప్రారంభిస్తున్న మోహన్‌రావు

ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

జఫర్‌గఢ్, ఆగస్టు 1 : గ్రామీణ ప్రాంత ప్రజలు ఆర్టీసీ బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్-1 డిపో మేనేజర్ మోహన్‌రావు అన్నారు. మండలంలోని తమ్మడపల్లి(జి)లో గురువారం ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు బస్ సర్వీస్‌ను ప్రారంభించామన్నారు. తమ్మడపల్లి(జీ), సూరారం, షాపల్లి గ్రామాల నుంచి బస్సు నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్, మాజీ ఏఎంసీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు వెంకటస్వామి, శివయ్య, మాజీ సర్పంచ్ అన్నెపు పద్మా అశోక్, మారపల్లి ప్రభాకర్, ఇల్లందుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళా ప్రయాణికులకు ఆర్టీసీ లక్కీడ్రా

జనగామ, ఆగస్టు 1 (నమస్తే తెలంగాణ) : డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళలను ప్రోత్సహించేందుకు ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లక్కీడ్రా గురువారం కొనసాగింది. జనగామ డిపో మేనేజర్ స్వాతి ఆధ్వర్యంలో తీసిన లక్కీడ్రాలో ప్రయాణికులు వసంత (జనగామ), బీ పూజ(ఉప్పల్), ఎం సౌజన్య (హనుమకొండ) విజేతలుగా ఎంపికయ్యారు. వీరికి డిపో అసిస్టెంట్ మేనేజర్లు హుస్సేన్, అజయ్ సహా సూపరింటెండెంట్ వై యాదమణిరావు విలువైన బహుమతులు అందజేశారు.

మృతుల కుటుంబాలకు చేయూత

నర్మెట, ఆగస్టు 1 : మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు గొట్టె వెంకటయ్య కుటుంబ సభ్యులకు డీసీసీ జిల్లా కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి క్వింటాల్ బియ్యాన్ని గురువారం అందించారు. ఇదే గ్రామానికి చెందిన ప్రజ్ఞాపురం కనకయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి, గ్రామ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, నాయకులు కొన్నె తిరుపతి, కొన్నె అంజనేయులు, వలబోజు శ్రీనివాస్, కన్నెబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

జితేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న అధ్యాపకులు

జీజేసీ ప్రిన్సిపాల్‌గా జితేందర్‌రెడ్డి

దేవరుప్పుల, ఆగస్టు 1: దేవరుప్పుల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కల్లూరి జితేందర్‌రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన రాపోలు ప్రభాకర్ కొంత కాలం క్రితం గుండెపోటుతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో వర్ధన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన జితేందర్‌రెడ్డి బదిలీపై దేవరుప్పులకు వచ్చారు.

వంతెనల నిర్మాణం పూర్తి చేయాలి : సీపీఎం

జనగామరూరల్, ఆగస్టు 1 : జనగామ - హుస్నాబాద్‌కు రూట్‌లో రహదారిపై వంతెనల నిర్మాణం పూర్తి చేసి రవాణా సౌకర్యం మెరుగుపర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనుకారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన పాదయాత్ర నిర్వహించారు. కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ నుంచి చీటకోడూరుకు వెళ్లే దారిలో రిజర్వాయర్ల వంతెనలు ఉండడంతో వాగు పొంగిపొర్లుతున్నప్పుడు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరిగడి నుంచి గానుగుపహాడ్, హుస్నాబాద్ వెళ్లే దారిలో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. నాయకులు బోడ నరేందర్, యాదగిరి, ఉపేందర్, బూడిద గోపి, సందీప్, ధర్మబిక్షం పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్య సదస్సు

జనగామరూరల్, ఆగస్టు 1 : మండలంలోని యశ్వంతాపూర్ క్రీస్తుజ్యోతి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం బీటెక్ మూడో సంవత్సరం విద్యార్థులకు ప్లేస్‌మెంట్‌పై నైపుణ్య సదస్సు నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ విజయపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో రెండు రోజులు నిర్వహించనున్న సదస్సులో నిపుణులు వివిధ అంశాలపై అవగాహన కల్పించనున్నారు. తొలిరోజు కంపెనీ సీఈవో, సీటీవో, సాఫ్ట్‌వేర్ ట్రైనర్ అభిజిత్, సతీశ్, శ్రీధర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 240 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్లు

ఆటో డ్రైవర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఆగస్టు 1 : ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని ఆటోడ్రైవర్లు డిమాండ్ చేశారు. ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా గురువారం ఆటో డ్రైవర్ల యూనియన్ మండల అధ్యక్షుడు గుర్రం మధుమోహన్ ఆధ్వర్యంలో శివునిపల్లి రైల్వే స్టేషన్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ తీశారు. మధుమోహన్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం బీమా కల్పించాలని, ప్రతి నెల రూ.10 వేలు ఇవ్వాలని, మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి నీల మొగిళి, గౌరవాధ్యక్షుడు రాజారపు జయపాల్, జిల్లా ఉపాధ్యక్షుడు చింత ప్రవీణ్‌కుమార్, శివునిపల్లి అధ్యక్షుడు పార్నంది భిక్షపతి, ఉపాధ్యక్షుడు తిరుమల్, బీ సమ్మయ్య, గుర్రం కుమార్ పాల్గొన్నారు..

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

నెల్లుట్లలో మాట్లాడుతున్న డీడబ్ల్యూవో జయంతి

లింగాలఘనపురం/బచ్చన్నపేట/రఘునాథపల్లి/దేవరుప్పుల,/స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 1 : అంగన్‌వాడీ కేంద్రాలు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీడబ్ల్యూవో జయంతి పిలుపునిచ్చారు. మండలంలోని నెల్లుట్లలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ శిశువు పుట్టిన గంటలోపే తల్లిపాలు పట్టించాలన్నారు. దీంతో శిశువుకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళాసాధికారిక శక్తి కోఆర్డినేటర్ శారద, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సావిత్రి, పుష్ప, అంగన్‌వాడీ టీచర్లు శ్రీలత, మారుతి, సురేఖ, సుల్తానా, వరలక్ష్మి పాల్గొన్నారు. బచ్చన్నపేట మండలం ఆలింపూర్, రామచంద్రాపూర్‌లో నిర్వహించిన సమావేశాల్లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మనోహర, కవిత మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, విజయలక్ష్మి, వినోద, పెరుమాళ్ల సునీత, ఏఎన్‌ఎంలు మమత, సంపూర్ణ, రజిత,ఆశ వర్కర్లు ప్రమీల, స్వప్న పాల్గొన్నారు. రఘునాథపల్లిలో అంగన్‌వాడీ టీచర్లు నిర్వహించిన సమావేశంలో సెక్టార్ సూపర్‌వైజర్ సరస్వతి మాట్లాడారు. తల్లిపాలతోనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం సంధ్యారాణి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. దేవరుప్పుల మండలం చిన్నమడూరులో నిర్వహించిన సమావేశంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు హైమవతి, నర్సమ్మ, లలిత పాల్గొన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మునిగాల రాణి, పుష్పలీల, గోనెల చంద్రు, దారం కుమార్ పాల్గొన్నారు.

మూగజీవిపై పైశాచికం..

జనగామరూరల్, ఆగస్టు 1 : మూగజీవి అని చూడకుండా దుండగులు బర్రె తోకను కత్తిరించిన ఘటన మండలంలో వెలుగు చూసింది. మరిగడికి చెందిన రైతు పిట్టల ఉపేందర్ వ్యవసాయం, పాల వ్యాపారం చేస్తుంటాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి వ్యవసాయ బావి వద్ద బర్రెను కట్టేసి ఇంటికి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు దారుణానికి పాల్పడ్డారు. పైశాచికంగా వ్యవహరించి బర్రె తోకను కత్తిరించారు. గురువారం గమనించిన బాధిత రైతు దుండగులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.